సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 31 డిసెంబర్ 2023 : పేజీలు 10

# జనవరి 1 నుండి నుమాయిష్

## ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జనవరి మాసం వస్తుదంటే చాలు నగర ప్రజలకు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (ఎగ్జిబిషన్) గుర్తుకు వస్తుందని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతి ఏడు మాదిరిగానే ఈ యేడు కూడా ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించేందుకు సొసైటీ నాయకుల ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. జనవరి ఒకటవ తేదినుంచి నలభై ఐదు రోజుల పాటు నగర ప్రజలను అలరించేందుకుగాను ఎగ్జిబిషన్ సర్వహంగులతో తీర్చిదిద్దుతున్నారు. 83వసంతాల అఖిలభారత ఎగ్జిబిషన్ ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటనరీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ కార్యదర్శి బి. హనుమంతరావు, ఉపాధ్యక్షులు వి. సత్యేందం , సంయుక్త కార్యదర్శి చంద్రజీత్ సింగ్, కోశాధికారి ఈ. రాజేందర్ కుమార్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ (నుమాయిష్)

మిగతా 2లో

సమిష్టి కృషితోనే

# అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా ప్రతినిధులంతా పార్టీలకతీంగా ప్రజలతో మమేకమై పనిచేసినవుడే అభివృాఎద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. శనివారం దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌన్సిల్ సభ్యులు, ఉద్యోగులు హ్యాట్రిక్ గెలువు ఆనంతరం మొదటిసారి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన

మిగతా 2లో

# ప్రజల సమస్యలు తెలుసుకుంటాం

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్న్యూస్ : జనవరి 2 నుండి నియోజకవర్గ పరిధిలోని బస్తీలు, కాలనీలలో పర్యటించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 6 డివిజన్ లలో గల బస్తీలు, కాలనీలలో పర్యటించి చేపట్టిన అభివృాఎద్ధి పనులను పర్యవేక్షించడం జరుగుతుందని, అదేవిధంగా ఆయా ప్రాంతాల లోని ప్రజల సమస్యలను కూడా తెలుసుకుంటామని ఆయన వివరించారు. జనవరి 2 వ తేదీన బన్సీలాల్ పేట డివిజన్ లో, 3 వ తేదీన రాంగోపాల్ పేట డివిజన్, 4 వ తేదీన సనత్ నగర్ డివిజన్ లలో పర్యటిస్తామని వివరించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల ఇబ్బందులను తొలగించే ందుకు కోట్లాది రూపాయల విలువైన వివిధ అభివృాఎద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఎన్నికల కోడ్ రావడం వలన చేపట్టిన పనులలో కొన్ని నిలిచిపోయాయని చెప్పారు. వాటిలో కొన్ని అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభమైనాయని, మిగిలిన పనులను కూడా త్వరలో ప్రారంభించే

మిగతా 2లో

# దరఖాస్తు దారులకు అధికారులు సహకరించాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజా పాలన కార్యక్రమంలో లబ్దిదారులు సమర్పించే దరఖాస్తు ఫారాల్లో అన్ని కాలమ్స్‌ను పూర్తిగా నింపేవిధంగా సంబంధిత అధికారులు తగిన చొరవ తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బహ దూర్‌పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలను ఆయన సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి దరఖాస్తులు సమర్పించిన లబ్దిదారులతో నేరుగా మాట్లాడమే గాక,వారివద్దనున్న దరఖాస్తులనుసైతం పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దరఖాస్తులు ఆయా గ్యారంటీల

మిగతా 2లో

# జనవరి 1నుండి నుమాయిష్

**మొదటి పేజీ తరువాయి :**
వివిధ పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లు దేశ నలుమూలలలో ఉన్న పరిశ్రమల వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునేందుకుగాను స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తదితర ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలను చేపట్టేందుకుగాను నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. 83 సంవత్సరాలుగా జంట నగరాల ప్రజలను అలరిస్తున్న ఎగ్జిబిషన్ ను ఘనంగా నిర్వహించేందుకు సందర్శకులకు పలు సౌకర్యాలు కల్పించేందుకుగాను ప్రత్యేక దృాఎష్టి సారించడం జరుగుతుందన్నారు. జనవరి 1వ తేదిన 83వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో తమ స్టాళ్లను సిద్ధంగా చేసేందుకు గాను ముమ్మరం చేస్తున్నారు. అంతేకాకుండా సోసైటి వారు వ్యాలంటీర్లతో పాటు ప్రైవేట్ సెక్యూర్టీతో ఎగ్జిబిషన్ ను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నలబై ఐదు రోజులపాటు ఎగ్జిబిషన్ వద్ద పోలీసు బందో బస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మియాపూర్, ఎల్బీనగర్ నుంచి నడిచే మెట్రో రైల్ అర్ధరాత్రి వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందన్నారు. అంతేకాకుండా వారికి ప్రత్యేకంగా మెట్రో రైల్ టిక్కెట్ కౌంటర్లను కూడా ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కరోనా నేపథ్యంలో సందర్శకులు మాస్క్ లను ధరించాలన్నారు. అంతేకాకుండా అవసరమనుకుంటే ఉచితంగా మాస్క్ లను అంద చేయడం జరుగుతుందన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 20 విద్యాసంస్థలు కొనసాగుతున్నట్లు చెప్పారు. సామాజిక దృా ఎక్పథంతో ముందుకు సాగుతూ 2వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. 30వేల మంది విద్యార్దినులకు విద్య భోదనలను అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారులకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వ వరంగా సహాయ సహకారాలను అందిస్తామన్నారు. వృాఎద్దులు నడవ లేని వారికి ఎగ్జిబిషన్ లోపల ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు వాహనాలతో సందర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. నుమాయిన్ ను దృాఎష్టిలో పెట్టుకుని టిఎస్ ఆర్టీసి పలు డిపోలకు చెందిన బస్సులను ప్రత్యేకంగా నడువుతామన్నారు. సొసైటీ సభ్యులు అశ్వాక్ హైదర్, బి.ప్రభాశంకర్, ఎన్. వినయ్ కుమార్, జి.ఆర్ అశోక్, పి. శ్రీనివాస్, బి. ఆనంద్ కుమార్. ఎ. ఉమారాణి. డి. కృాష్ణ బాస్కర్, సుఖేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుంటాం

**మొదటి పేజీ తరువాయి :**
విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

**ఆరు గ్యారెంటీల అమలు అసాధ్యం...తలసాని**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం అసాధ్యమని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిని అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్దిని చాటుకోవాలని చెప్పారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరినందున అర్హులైన వారితో దరఖాస్తు చేయించాలని సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ డివిజన్ అద్యక్షులు, ముఖ్య నాయకులను ఆదేశించారు. మీ మీ పరిధిలోని బస్తీలు, కాలనీలలో ఇంటింటికి వెళ్ళి అర్హులైన వారికి దరఖాస్తులను అందించే విధంగా చూడాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను పార్లమెంట్ ఎన్నికల వరకు కూడా అమలు చేయకుండా కాలయాపన చేయాలని చూస్తుందనే అనుమానాలు ప్రజలలో కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని నిలదీస్తా రని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలను లక్ష్మి, టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, ఉప్పల తరుణి, డివిజన్ అధ్యక్షు లు కొలను బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆకుల హరికృాఎష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, వివిధ డివిజన్ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# దరఖాస్తు దారులకు అధికారులు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి :**కింద లబ్ది పొందేందుకు నింపిన ఫారాలను పూర్తిగా నింపేవిధంగా అధికారులు ఆర్జీదారులకు సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు. అవసరమైతే వారికి దరఖాస్తు నింపి ఇవ్వాలనిఒక కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని,దరఖాస్తు ఫారాలు ప్రభుత్వం ఇచ్చినవైనా లేదా జిరాక్స్ ఫారాలైన అనుమతించా లన్నారు. దరఖాస్తులను నింపడంలో ఏ రంగు పెన్ను ఉపయోగించి పూర్తిచేసిన అనుమతించాలని, దరఖాస్తులు తెలుగు,ఉర్దు,ఇంగ్లీషు భాషలలో ఏ భాషలో నింపి సమర్పించిన అనుమతించాలని ఆయన సూచించారు. రేషన్కార్డులకోసం ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలని,దరఖాస్తు ఫారంలో ఉన్న ఐదు గ్యారంటీలలు కాకుండ ఇతర సమస్యలపై వచ్చే దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేసి,దానిద్వారా దరఖాస్తులను స్వీకరించి, తగిన రసీదును ఇవ్వాలన్నారు. అన్ని దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేయాలని,పూర్తి వివరాలు ఫోన్ నెంబర్తోసహా నమోదు చేసుకోవాలన్నారు. పెన్షన్,మహాలక్ష్మి,ఇందిర్మ ఇండ్ల దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీకు దరఖాస్తులను నింపడంలో సమస్యలు ఉంటే ఇక్కడి అధికారులను అడిగి సరైనరీతిలో సమర్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ,బహదూర్పురా ఏమ్మెల్యే మహ్మద్ ముబీన్,చార్మినార్ ఏమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ, బల్దియా జోనల్ కమీషనర్లు వెంకన్న, సంధ్య, సంబంధిత అధికారులు,మండల తహసిల్దార్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం భక్త సమాజం వారి నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

## సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ఆధ్యాత్మిక, సామాజిక సేవలను కొనియాడిన వక్తలు



వనస్థలిపురం,మేజర్న్యూస్:బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్కాలనీ లోని శ్రీ చంద్ర కళా వేదికపై శనివారం వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం నూతన తెలుగు క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు అపురూపంగా చూసుకునే కళావేదికను మోడల్గా తీర్చి దిద్దడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంగణంలో మంచినీటి సౌకర్యం కోసం బోరు వేసి మోటారు ఏర్పాటు చేయిస్తానని ఈ సందర్బంగా కార్పోరేటర్ హామీ ఇచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు వాటితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి సేవలు హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గో రక్షకులు యాదగిరిరావు, కాలనీ అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్రావు, జాగృతి అభ్యుదయ సంఘం అద్యక్షులు భావన శ్రీనివాస్, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి, జడ్జ్ కృష్ణమూర్తి, నారాయణరావు, జూపాల్రెడ్డిలు పాల్గొని మూర్తి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వర్ధిని, నరసింహారెడ్డి, రమేష మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే

# అభివృద్ధి సాధ్యం





**మొదటి పేజీ తరువాయి :**ఎమ్మెల్యేకి సాధర స్వాగతం పలుకుతూ ఘనంగా సత్కరించారు. అనంతరం 545.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న వివిధ అభివృాఎద్ది కార్యక్రమాలకు ఆమోదం కౌన్సిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా ప్రజల్లో తిరుగుతూ పార్టీలకతీతంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసినవుడూ ప్రజల మన్నలను పొందవచ్చన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేసే నాయకుడికి ఓటమి ఉండదనడానికి నిదర్శనం ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ లో మూడవసారి బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడమేనన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రహస్యం అడిగిన కౌన్సిలర్లతో సరదాగా మాట్లాడుతూ రోజూ ఉదయం వ్యాయామం, ధ్యానం చేయడం మన దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరిని ప్రేమతో పలకరించి వారి సమస్యను తీర్చడమే తన విజయ రహస్యమని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, ఎమ్మార్వో సుచరిత, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఈయర్ వేడుకలకు ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటవరకే అనుమతి

## సి.పి. కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి..



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించే త్రి స్టార్,ఆపైనగల హోటళ్లు, క్లబ్స్,బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్‌లు తప్పని సరిగ్గా ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంటవరను నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు తగిన అనుమతి ఉందని, అర్ధరాత్రి ఒంట గంటల తర్వాత వేడుకలు నిర్వహించి విచ్చలవిడిగా వ్యవహరిస్తే,సంబంధిత నిర్వాహకులమీద కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే సంస్థలు తప్పని సరిగ్గా ఏంట్రీ,ఏగ్సిట్ గేట్లవద్ద,లోపల సి.సి.కెమెరాలను ఏర్పాటు చేయాలని,రికార్డింగ్,పార్కింగ్ సౌకర్యాలనుకూడ సమకూర్చాలన్నారు. నూతన సంవత్సరంగా కేవలం 45 డెసిబెల్స్ మేరకు శబ్ధం ఉండాలని,ఏమాత్రం విచ్చలవిడిగా శబ్ధం పెంచి,ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తే సంస్థల నిర్వాహకులమీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. క్లబ్,పబ్,బార్ అండ్ రెస్టారెంట్లలో,త్రి స్టార్,ఆపైనగల స్టార్ హోటళ్ళలో మైనర్లకు ఏమాత్రం ప్రవేశం కల్పించవద్దని,కేవలం జంటలకే తగిన అనుమతి ఇవ్వాలని,వేడుకల్లో ఏవరైనా డ్రగ్స్ను సేవిస్తే,సంబంధిత సంస్థల నిర్వాహకులమీద కఠినంగా వ్యవహరిస్తామని,ద్విచక్రవాహనాలమీద వెళ్ళెవారు అతిగా శబ్ధంచేసి విచ్చలవిడిగా వాహనాన్ని నడిపితే,సైలెన్సర్ను తొలగిస్తామన్నారు. నిర్వాహకులు తప్పని సరిగ్గా నూతన సంవత్సర వేడుకలు ముగిసిన తర్వాత వాహనాదారులను అతిగా వాహనం నడపవద్దంటూ తగిన హెచ్చరికలుకూడ చేయవల్సిన బాధ్యత నిర్వాహకులదేనని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి చెప్పారు.

# వ్యాయామ ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

## తెలంగాణ అన్ ఎంప్లాయ్ ప్రైవేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రాథమిక విద్య నుండి ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఉంటే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలు విశ్వవిద్యాలయాల్లో వేల సంఖ్యలలో పి ఈ టి ,పీడి మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ,గత ప్రభుత్వం భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి , అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాధగోని సైదులు గౌడ్ , అశోక్ అకాడమీ డైరెక్టర్ అశోక్ లు ఆవేదన చెందారు. ఈ మేరకు శనివారం బషీర్బాగులోని సురవరం ప్రతాపరెడ్డి హాలులో జరిగిన కేజీ టు పీజీ వ్యాయామ విద్య రాష్ట్ర స్థాయి సమావేశంలో అతిథులు అశోక్ , టీజేఎస్ యూత్ ప్రెసిడెంట్ సలీం పాషా, డిగ్రీ కాలేజ్ పిడి అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమన్న , కార్యదర్శి డాక్టర్ బాలరాజు ,జూనియర్ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ సోమేశ్వర రావు , కేయూ వ్యాయామ విద్య పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ గౌడ్, గురుకుల పిఈటి సాధన సమితి అభ్యర్థులతో కలిసి వారు మాట్లాడారు. నోటిఫికేషన్ నెంబర్ 16 / 2017 ప్రకారం 616 గురుకుల పిఈటి పోస్టులకు ఆర్డర్ మెరిట్ ప్రకారం వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు . మెగా డీఎస్సీ లో భాగంగా పిఈటి పోస్టులు లేనటువంటి 1500 ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా పీఈటీ పోస్టులను సాంక్షన్ చేసి అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు . జూనియర్ కాలేజ్ పిడి నోటిఫికేషన్ 91 పోస్టులకు అదనంగా మరో రెండు వందల ఎనభై నాలుగు పీడీ పోస్టులతో అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసి అందరికీ అవకాశం కల్పించాలని కోరారు. జిసిపిఈ కాలేజీలోని 23 పిడీ పోస్టులు డిగ్రీ కాలేజీలోని 110 పిడి పోస్టులు మరియు యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న ఫిజికల్ డైరెక్టర్లు అన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని మోడల్ స్కూల్లో ఔట్సోర్సింగ్ పిడి ఒక్కరే ఉన్నందున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి మోడల్ పాఠశాలలకు మరొక ఇద్దరు శాంక్షన్ చేసి , నోటిఫికేషన్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు .కేజీబీవీ లలో పనిచేస్తున్న పీఈటీలకు సబ్జెక్ట్ టీచర్లైన పి జి సి ఆర్ టి లతో సమానమైన రూ.30 వేల రూపాయల వేతనం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కళ్యాణలక్ష్మి చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుంది : ఎమ్మెల్యే వివేకానంద




కొంపల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలకు స్వర్ణయుగమని, కళ్యాణలక్ష్మి చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శనివారం దుండిగల్ లోని ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన 18 మంది కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు దాదాపు 19 లక్షల విలువైన కళ్యాణలక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కెసిఆర్ మానస పుత్రిక పథకమని, బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకే నేడు చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సుచరిత, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చోరికి పాల్పడ్డ యువకుడి రిమాండ్





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్..ఎవరు లేని సమయంలో ఇండ్లలో చోరికి పాల్పడుతున్న యువకున్ని బోరబండ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి బోరబండ పీఎస్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఆర్‌నగర్ ఏసీపి వై.వెంకటేశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం ఈస్ట్‌గోదావరి జిల్లాకు చెందిన నాగేశ్వర రావు కుమారుడు కొలిపాక మణికంఠ (21) స్థానికంగా ఉన్న అక్షర జూనియర్ కాలేజిలో ఇంటర్‌మీడియట్ చదువుకున్నాడు. లక్కీ 7 పేరుపై ఉన్న ఆన్‌లైన్ గేమ్‌లు ఆడి అప్పులు చేయడంతో తండ్రి తనకు ఉన్న స్థలాన్ని అమ్మి అప్పు చెల్లించాడు. అనంతరం నగరానికి వచ్చిన మణికంఠ పంజగుట్టలో ఉన్న సినిమా హాల్ టికెట్ కౌంటర్‌లో ఉద్యోగం చేస్తు ఎంఎస్ మక్తాలో నివాసం ఉంటున్నాడు.తన అలవాటు మార్చుకోకుండా ఆన్‌లైన్ గేమ్‌ల పై డబ్బులు పోగొట్టుకుంటున్న క్రమంలో జీతం సరిపోక దొంగతనాలకు పాల్పడు తున్నాడు. బయటికి వెల్తున్న క్రమంలో ఇతర కుటుంబ సభ్యుల సౌకర్యం మేరకు తాళం చేయిని పరిసర ప్రాంతాల్లో ( పూల కుండి, షూ, డోర్ స్లాబ్) ల వద్ద ఉంచే ఇండ్లను టార్గెట్ చేసి ఎవ్వరూ లేని సమయంలో దర్జాగా తాళం తీసి చోరి చేయడం ఇతడు అలవాటుగా మార్చుకున్నాడు అలా బోరబండ పీఎస్ పరిధిలో నాలుగు చోట్ల 207 గ్రాముల బంగారం, 5 వెయిల రూపాయలు చోరి చేశాడు. దొంగలించిన బంగారాన్ని కొంత తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవడంతో పాటు కొంత మహంకాళీ వీదిలో కరిగించి బంగారాన్ని అమ్మేశాడు. క్రైం, సీసీఎస్ పోలీసులు సమిష్టిగా శ్రమించి బోరబండలో అనుమానస్పదంగా తిరుగుతున్న మణికంఠను 29 వ తేది అదుపులోకి తీసుకొని విచారించిన మేరకు దొంగతనం చేసినట్టు అసలు విషయం బయటపడింది. అతని వద్ద 54 గ్రాముల బంగారం రికవరీ చేసి కేసు నమోదు చేశాము. కోర్టులో హాజరు పరిచి కస్టడీ లభించిన అనంతరం పూర్తి విచారణ చేపట్టనున్నట్లు ఏసీపి తెలిపారు. ఇలాంటి ఘటనలకు చోటు కల్పించకుండా ప్రతీ కుటంబ సభ్యులు తమ వద్ద తాళం చెయి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఏసీపి ప్రజలకు సూచించారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తు రివార్డ్ లభించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, డీఐ భూపాల్ గౌడ్, సిబ్బంది బాలకృష్ణ , రాహుల్, రవి, లింగమూర్తి పాల్గొన్నారు.

## గ్రామంలోని ప్రతి ఇంటికి అక్షింతలు అందజేయాలి

శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధిలోని శంభీపుర్ లో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్ధ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అయోధ్య రామ్ మందిర్ నుండి వచ్చిన అక్షింతలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ విగ్రహాల నుండి మహంకాళి ఆలయం వరకు ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ అయోధ్యా నుండి వచ్చిన అక్షింతల స్వాగత కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి అక్షింతలు అందజేయాలని హనుమాన్ యూత్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు తిరుమలేష్, మల్లేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు : కె.పి.విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతీ కేంద్రంలోనూ దరఖాస్తు ఫారాలు సరిపడా ఉంచాలని.. ఎవరైనా దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, సూరారం కాలనీ, ఎస్ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీలలో ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల, దరఖాస్తు కేంద్రాలను యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ సందర్శించారు. అనంతరం సూరారం కాలనీలో లూయిస్ బ్రెయిలీ భవనంలో నెలకొల్పిన కేంద్రాన్ని సందర్శించి డి.ఇ. పాపమ్మను కలిసి, ప్రజల నుంచి స్వీకరిస్తున్న 6 గ్యారంటీల దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. తదనంతరం అపురూప టౌన్షిప్ కమ్యూనిటీ హాల్లో, నెలకొల్పిన కేంద్రాన్ని సందర్శించి ఎ.ఇ.సురేందర్ నాయక్ తో కలిసి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళారుల ద్వారా అమ్ముకున్నారని ఆరోపించారు. దళిత బంధు సంపన్న వర్గాలకు ఇచ్చి కమిషన్లు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం పేదల నివసిస్తున్న రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలను అందించాలన్న, కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు.అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోగజ్జల రమేష్, చందు, ఎన్నారెడ్డి, సుభాష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సూర్య

ఆదివారం
31 డిసెంబర్ 2023

# మియాపూర్ ఎంఏ నగర్‌లో పర్యటించిన జగదీశ్వర్ గౌడ్



మియావూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి బస్తీని,కాలనీలలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి కృాఎషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు .శనివారం మియపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్ బస్తీలో దీర్ఘకాలికంగా ఉన్న అభివృాఎద్ధి పనులు, బస్తీలో ఉన్న ఇల్లు,రోడ్ల సమస్యలను డివిజన్ నాయకులు,కాలనీ సభ్యులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్,కాలనీ,బస్తీలను ఆదర్శవంతమైన సుందరంగా తీర్చిదిదేలా,అందరి సమిష్టి కృాఎషితో అభివృాఎద్ధి పనులను చేపడతామని ,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,సాంబశివరావు, తిరుపతి, రామచందర్, రవి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

# అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## మందిర నమూనా కరపత్రం ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగి తీరాలనే హిందువుల ఆకాంక్ష సిద్ధించింది. రామ మందిర నిర్మాణమే హిందువుల స్వాభిమాన సంకేతం. 2024, జనవరి 22న అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో జనసంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు శ్రీ పండరీనాథ్ గారు, జనసంపర్క అభియాన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ శ్రీ రాజేశ్వర్ రెడ్డి గారు, కో కన్వీనర్ జగదీశ్వర్ గారు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ గారు, శ్రీ నరసింహమూర్తి గారు, రాష్ట్ర సహకార్యదర్శి శశిధర్ గారు , ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి గారు, బజరంగ్దళ్ స్టేట్ కన్వీనర్ శ్రీ శివ రాములు గారు తెలిపారు. శనివారం భాగ్యనగరంలోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి ఒకటి 2024 నుంచి 15వ తేదీ వరకు (15 రోజులపాటు) జనసంపర్క అభియాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు, రాములవారి చిత్రపటం, మందిరం నమూనా కరపత్రం, ప్రతి ఇంటికి అందజేసేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి హిందువును ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం చేసేందుకు వ్యవస్థ తయారైందని చెప్పారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లె.. తండా ..గ్రామము.. పట్టణము.. నగరము.. మహానగరాల్లో సైతం అక్షింతలు పంపిణీ చేసి అయోధ్య రామ మందిర దర్శనానికి ఆహ్వానం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జయ రామ నామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణం, హారతి ఇచ్చి, దేవి దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రత్యేక పూజలు చేయాలని హిందూ బంధువులకు వారు పిలుపునిచ్చారు. జనవరి 22న మధ్యాహ్నం 12 :30 నిమిషాలకు అయోధ్యలో జరిగే విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని దూరదర్శన్ ద్వారా టీవీ లైవ్ లలో అందరూ వీక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సాయంత్రం పంచభూతాలను ఆహ్వానిస్తూ కనీసం ఐదు దీపాలను వెలిగించి ప్రతి ఇంటిలో దీపావళి చేసుకోవాలని సూచించారు. ఆభాల గోపాలం ఈ మహా యజ్ఞంలో పాల్గొనాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విజ్ఞప్తి చేస్తుంది అని తెలిపారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ రాగంను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ కుమార్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వీరేష్,సుమంత్ కుమార్, రమేష్, వీరయ్య, శ్రీనివాస్, రాము, గోపాల్ యాదవ్, రాఘవేందర్, దామోదర్, చిరంజీవి, రాములు, వెంకటేష్, కాసినాథ్, చంద్రశేఖర్, నరేష్, రాములు, శ్రీనివాస్, సౌజన్య, భాగ్యలక్ష్మి, శశికళ, కుమారి, కళ్యాణి, లక్ష్మి, రమాదేవి, సుధారాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండవర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయం

## పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లోని అల్లలూయా చర్చి లో క్రైస్తవులకు గిఫ్ట్ ప్యాక్లు పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృాఎషి చేస్తున్నరాని కాంగ్రెస్ సర్కార్ సర్వమతాలను గౌరవిస్తూ వాటికి సముచిత స్థానం కల్పిస్తున్నదని పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ లు అన్నారు. క్రిస్మస్ వేడుకలను పేదలు ఘనంగా జరుపుకునేలా ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్ లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి గారు సమన్యాయం చేస్తున్నారని ప్రతి ఒక్క మతాన్ని గౌరవిస్తూన్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇస్తెర్ ప్రమోదిని , పత్తి కుమార్ ,నాగశేషు ,శ్రీనివాస్ ,విట్టల్ నాయక్ ,పోచాలు గౌడ్ ,రాకేష్ , శ్రీకాంత్ ,గోపాల్ యాదవ్ ,నాగరాజ్ మురళి జోతి ,రాజు ,షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కాప్రా, మేజర్‌న్యూస్ : చక్రిపురం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం చక్రిపురం కాలనీలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి లు హాజరై నూతన కాలమానాన్ని క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి ప్రధాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి అవినాష్ భారత్ గ్యాస్ అధినేత డి మల్లారెడ్డి శ్రీరామ్ బేకరీ అధినేత విజయ్ కుమార్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ గౌడ్ బాలరెడ్డి ,చక్రిపురం కాలనీ ఉపాధ్యక్షులు డిఎం కొండారెడ్డి, కోశాధికారి అర్జున్ వరాల, ఉప కోశాధికారి సంతోష్ గుప్తా సంయుక్త కార్యదర్శి ఎన్ జగన్మోహన్ రెడ్డి, జి మురళి ,వెంకటేష్ గుప్తా , వేణుగోపాల్ రెడ్డి, అంజనేయులు, గంగిరెడ్డి ,వెంకట్రెడ్డి లక్ష్మణ్ గౌడ్ ఎస్ కే నజీర్, ఏం చంద్రారెడ్డి, శంకర్ నాయక్, మైపాల్ రెడ్డి ,వెంకటేశ్వరరావు, రామచందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఎమ్మెల్యే , కార్పొరేటర్ మాట్లాడుతూ చక్రిపురం కాలనీ వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఖాళీగా ఉన్న సమస్యలను తన దృాఎష్టికి తీసుకువచ్చిన యెడల పరిష్కరిస్తారని తెలిపారు



చర్లపల్లి డివిజన్ ఇందిరా నగర్ కాలనీ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీ ఆధ్యక్షుడు నర్సింహ రెడ్డి,కార్యవర్గ సభ్యులు,డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ రాకేట్‌ను ఛేధించిన టాస్క్‌ఫోర్స్ వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్‌రాష్ట్ర డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఓ నిందితుడిని టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ టీమ్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి లక్ష ఇరవై వేల రూపాయల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి.శ్రీబాలా బల్లవరపు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి డి.సి.పి.తెలిపిన వివరాల ప్రకారం.....బెంగుళూర్ నల్లుఇలహళ్ళి సమీపంలోని మారమ్మ దేవాలయం ప్రాంతంలో నివసించే శివరాంపూర్ బాబు కిరణ్ (26) వృత్తిరీత్యా ఇతను క్విక్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. తాను చేస్తున్న వృత్తిలో తగినమేరకు ఆదాయం లభించకపోవడంతో,బెంగుళూర్‌కు చెందిన దినకరన్ అనే వ్యక్తితో స్నేహం చేశాడు. సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు తగిన ప్రణాళికను రచించాడు. అందులో భాగంగా బాబు కిరణ్ ఎం.డి.ఎం.ఏ. డ్రగ్‌ను దినకరణ్‌నుంచి గ్రామ్‌కు రూ.6000ల చొప్పున కొనుగోలు చేసుకుని,వాటిని అధిక ధరకు అమ్మేవాడు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ఫిల్మ్‌నగర్‌లోని మూన్ షైన్ పబ్‌కు డ్రగ్స్‌ను సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తుండగా, తమ పోలీసులు అనుమానంమీద అతన్ని సోదా చేయగా, ఆయనవద్ద రూ.1,20,000ల విలువైన ఎం.డి.ఎం.ఏ.డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుని,అతన్ని వెంటనే అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఖలీల్ పాష,ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎం.జి.ఎస్.కృష్ణ, ఎస్.ఐ. షేఖ్ కవీఉద్దీన్,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరి దరఖాస్తులు స్వీకరించాలి.. పేదలకు సహాయకారిగా నిలవాలి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ గ్యారెంటీల పథకాలకు దరఖాస్తు చేసేందుకు అర్హులైన వారికి అవకాశం కల్పించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సూచించారు. ప్రజలు ఈ దరఖాస్తు పత్రాలను దాఖలు చేసేందుకు ఇబ్బంది పడకుండా తమ కార్యాలయం

- అధికారులకు ఎమ్మెల్యే పద్మారావు ఆదేశం
- ప్రజలకు సహకరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచన

ద్వార ఉచితంగా ప్రజలకు దరఖాస్తులను సమకూర్చుతామని ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై పద్మారావు గౌడ్ శనివారం సీతాఫలమండిలోని తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఉపకరించే దరఖాస్తు పత్రాలను కూడా కొందరు డబ్బులకు విక్రయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు మునిసిపల్ డివిజన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడకుండా అధికారులు సహకరించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్, ఇతర అధికారులను ఆదేశించారు. తమ కార్యాలయం ద్వారా కూడా ఉచితంగా ప్రజలకు దరఖాస్తులు అందిస్తామని తెలిపారు. అర్హులైన పేదలు ఈ దరఖాస్తులను తీసుకొని, వాటిని పూర్తి చేసేందుకు సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తమ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, అన్ని డివిజన్ల నేతలు తమ వంతు తోడ్పాటును అందించాలని పద్మారావు గౌడ్ సూచించారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు యువతకు ఎంతో దోహదం చేస్తోంది

## -శ్రేష్ఠ ఫౌండేషన్ చైర్మన్ ఏం. విక్రమ్‌గౌడ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తుందని,క్రీడల్లో తమ ప్రతిభను కనబరిస్తే,భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందని గోషామహల్ నియోజకవర్గం బి.జె.పి. సీనియర్ నాయకుడు మూల విక్రమ్‌గౌడ్ అన్నారు. శ్రేష్ఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన 12 టీమ్‌లు పోటీపడగా,ఫైనల్‌లో ప్రవీణ్ బ్రదర్స్,కింగ్స్ లెవెన్స్అంబేద్కర్‌నగర్,జుమ్మెరాత్‌బజార్‌లమధ్య ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలో కింగ్స్ లెవెన్స్ విజయం సాధించి ట్రోఫీను దక్కించుకుంది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మూల విక్రమ్‌గౌడ్ పాల్గొని ఫైనల్‌లో విజయం సాధించిన కింగ్స్ లెవెన్స్ టీమ్‌ను ఘనంగా అభినందించి,ప్రత్యేకంగా రూ.70వేల నగదు బహుమతిని అందజేసి ట్రోఫిని అందజేశారు. అదేవిధంగా రన్నర్స్‌కు రూ.30వేల నగదు బహుమతిని అందించారు. అనంతరం విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడలపట్ల ఆసక్తి ఉన్న



యువత ను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని,ఈ పోటీలు క్రీడాకారుల్లో నూతన ఉత్సాహన్ని నింపుతుందని ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో క్రికెట్ పోటీల్లో పాల్గొని,క్రీడల్లో మంచిగా రాణించి బంగారు పతకాలను సాధించి,రాష్ట్రం,దేశం ప్రతిష్టను పెంచేందుకు పాటు పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోఅరుంధతి సేవా మండలి అధ్యక్షులు మిద్య కృష్ణ,ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, బాలసాయిలు, తిరుమలేష్, లక్ష్మణ్,శివకుమార్,రాజు,సురేష్‌తోపాటు 12 టీమ్‌ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలి

## తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రానికి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని క్రైస్తవ సమాజాన్ని ఏకతాటి పైకి తెచ్చి ,కాంగ్రెస్ విజయంలో తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ కీలకపాత్ర వహించిందని రాష్ట్ర అధ్యక్షులు ముల్కల ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ జనరల్ సెక్రటరీ సన్నీ ఎడ్వర్డ్ ,మహిళా అధ్యక్షురాలు జి. షీభ, పెద్దెల్లి డేవిడ్ లతో కలిసి మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం క్రిస్టియన్లను అన్ని రంగాలలో మోసం చేసిందని తెలిపారు . ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన క్రైస్తవులను గుర్తించి, రాబోయే కాలంలో ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టులు , లోక్ సభ, రాజ్యసభ పదవుల్లో అవకాశాలు కల్పించాలని అధ్యక్షులు ములకల ప్రవీణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. నకిలీ సర్టిఫికెట్లతో క్రైస్తవులుగా చలామణి అవుతున్న ద్రోహులను , రేవంత్ రెడ్డి పదవులలో దూరం పెట్టాలని ఈ సందర్భంగా కౌన్సిల్ నేతలు విజ్ఞప్తి చేశారు.

## కలకత్తాలో జరుగుతున్న అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సమావేశంలో పాల్గొన్న ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్యా మూడు రోజుల ప్రత్యేక సమావేశం కలకత్తా నగరంలో ప్రారంభం అయ్యింది. ఈ సమావేశానికి నగరంనుంచి టి.ఎన్.జి.ఒ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ముజీబ్‌హుస్సేనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల కాంట్రీబ్యూటరి పెన్షన వ్యవస్థను రద్దుచేసి,పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని,ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని పెంచాలని,కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యూలరైజ్ చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కేంద్ర సంఘం కార్యదర్శి మారం జగదీశ్వర్,ఇన్‌ఛార్జీ అధ్యక్షులు కస్తూరి వెంకట్,కేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను సత్కరించిన కాకతీయ విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమెహిదీపట్నం రింగ్‌రోడ్డు నానల్‌నగర్‌లోని కాకతీయ విద్యా నికేతన్ హైస్కూల్ చైర్మన్ మధు,టీచర్ల బృందంకల్సి శుక్రవారం ప్రత్యేకంగా హ్యాట్రిక్ రికార్డును సాధించిన కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌నుకల్సి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్‌ను మహ్మద్ నసీరుద్దీన్‌నుకూడ ఘనంగా సత్కరించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



హైదరాబాద్, మేజర్ న్యూస్ : డబీర్పుర డివిజన్ లోని పురాని హవేలీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన యాకుత్పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ , రోడ్డు పని తీరుని పరిశీలించి సంబంధిత అధికారులకు కాంట్రాక్టరును సూచించారు. సాధ్యమైనంత త్వరగా రోడ్డు పనులను పూర్తి చేయాలని అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్డు పనులను పూర్తి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో డబీర్పుర కార్పొరేటర్ అలంబర్ వాలాజహి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫ్ఫెంధి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలి

### - టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఖైరతాబాద్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ,ఐమాక్స్ థియేటర్ పక్కన గల పార్కింగ్ స్థలంలో టి.ఎస్.ఆర్. టి.సి నూతన బస్సులను ట్రాన్స్ పోర్ట్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ వి.సీ. సజ్జనార్ ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి దరికి చేరడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఆరు గ్యారెంటీ లపై ఎటువంటి అపోహలకు గురికా వద్దని, ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడి దరికి చేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ అన్నారు. చంపాపేట్ డివిజన్ లోని లక్ష్మి గణేష్ నగర్ కాలనీలో ప్రజా పాలనలో భాగంగా జిహెచ్ఎంసి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఅభయహస్తం సెంటర్ ను శనివారం సందర్శించారు. దరఖాస్తులు అందించడానికి వచ్చే ప్రజలు సంయమనం పాటించాలని సూచించారు. అధికారుల సూచనలను పాటిస్తూ దరఖాస్తులను పూర్తి చేసి అందజేయాలని ఈనెల జనవరి 6 వరకు దరఖాస్తులను అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నా రు. ప్రభుత్వం ఆధార్ కార్డ్ అప్డేట్ అవసరమని చెప్పకపోయినా ప్రజలు ఆధార్ సెంటర్లో అధిక సంఖ్యలో బార్లు తీరుతూ సమయం వృఎధా చేసుకుంటున్నారని, ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డు తో పాటు రేషన్ కార్డు ప్రతి దరఖాస్తుకు జోడించి అధికారులకు అందిస్తే సరిపోతుందనీ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలకు ఆకర్షితులై ప్రజలు ఉదయం నుంచి సెంటర్లకు పోటెత్తుతున్నారని అన్నారు. జిహెచ్ఎంసి అధికారులు పోలీసులు ప్రజలకు సూచనలు చేస్తూ దరఖాస్తుల ప్రక్రియను సజావుగా సాగేందుకు కృఎషి చేస్తున్న వారి సేవలు అభినందనీయం అన్నారు.

# 'పిడికిటి' సహకారం ప్రజల 'శ్రీకారం'

● ఆరు పథకాల అమలులో ఆపన్న హస్తం అందిస్తున్న పిడికిటి గోపాల్ చౌదరి ● పిడికిటి సహకారం అధికారులకు వెసులుబాటు ● ఆపన్న హస్తం అందిస్తున్న పిడికిటి గోపాల్ చౌదరి ● అరుణ సమయంలో సైతం లక్షలాది మందికి సేవలందించిన పిడికిటి గోపాల్ చౌదరి ● పిడికిడి గోపాల్ చౌదరిని ప్రశంసిస్తున్న కాలనీవాసులు



కె.పి.హెచ్.బీ కాలనీ మేజర్ న్యూస్: క్రికెట్ గోపాల్ చౌదరి స్టైలే వేరు. ఏ పార్టీలో ఉన్న ఎక్కడ ఉన్న ప్రజాసేవ చేయడమే ఆయన నైజం. కరోనా సందర్భంగా వేస్తున్న టీకా ఇప్పించడంలో లక్షలాది మందికి సహకారం అందించారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారడం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆరు పథకాలను అమలు చేయడంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో పిడికిటి గోపాల్ చౌదరి ప్రజలకు పూర్తి సహకారం అందిస్తున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలకు అనుగుణంగా కె పి హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రమ్య గ్రౌండ్ పక్కన గల మూడో పేస్ వార్డ్ ఆఫీసు వద్ద పిడికిటి గోపాల్ చౌదరి దరఖాసుదారులకు ఆరు పథకాల అమలు లో దరఖాస్తు ఫారం ఎలా నింపాలి, ఏ వివరాలు అందించాలి, ఏ జిరాక్సు పత్రాలు జతపరచాలి అనే విషయాలను దరఖాసుదారులకు సూచన చేస్తూ సహకారం అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆరు పథకాల అమలులో భాగంగా అభయ హస్తం, సేవా కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి మహిళా కార్యకర్త సుకన్య తదితరులు సహకారం అందిస్తున్నారు. పిడికిట గోపాల్ చౌదరి ఔత్సాహిక దరఖాస్తులకు సూచనలు చేస్తూ సహకారం అందించడంతో సంబంధిత అధికారులకు సహకారం అందించినట్లు అవుతుంది.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న టూరిజం మాజీ చైర్మన్

హయత్ నగర్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ వారసిగూడ లోని బౌద్ధ నగర్ లో జి ఆంజనేయ స్వామి ఇంటి వద్ద శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. 34వ సారి అయ్యప్ప మాల ధరించిన జి రమేష్ గురు స్వామి, కన్నె స్వామి జి ఆంజనేయస్వామి ఆధ్వర్యంలో ఈ అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమంలో టూరిజం మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవీఎఫ్ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు నర్సింగరావు గుప్త, తూప్రాన్ ఐవీఎఫ్ మెంబర్ నారాయణ గుప్త, టిడిపి లీడర్ వెంకటేష్, ప్రకాష్ తో పాటు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన'ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీ నగర్ ఇంచార్జి



హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ ఎల్బీ నగర్ నియోజక వర్గ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభయహస్తం గ్యారెంటీ హామీలను అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని, లబ్ధి పొందాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ, కులమత పార్టీ భేదాలు చూడకుండా ప్రజలందరి అభ్యున్నతి,అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. అనంతరం ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రజలకు సహకరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, విటల్ రెడ్డి, రఘుపతి, శంకరయ్య,గిరి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుంది



హయత్ నగర్ మేజర్ న్యూస్: పాఠశాలలో నిర్వహించే విద్య విజ్ఞాన ప్రదర్శనల వల్ల విద్యార్థులలో మానసిక నైపుణ్యత పెరుగుతుందని శాంతినికేతన్ ప్రిన్సిపల్ సుధా అన్నారు. హయత్ నగర్ శాంతినికేతన్ ప్రైమరీ స్కూల్లో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రాగణం లో ఏర్పాటు చేసిన ప్రదర్శన లో 1 వ తరగతి నుండి 6 వ తరగతి వరకు విద్యార్థులు తల్లితండ్రులు, టీచర్ల సహకారంతో చేసిన పలు రకాల ప్రదర్శనలు చూపించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు హాజరై ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లత, సంధ్య, ఇంచార్జ్జి సుకన్య, మాధవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జియాగూడ కుర్మబస్తీ సమీపంలోగల చారిత్రాత్మకమైన శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో కోయల్కార్ బబ్లూ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 18మెట్ల పడిని విభిన్న రకాల పూలతో అందంగా తీర్చిదిద్దారు. జియాగూడ భజన మండలి తరపున భక్తి గీతాలపాన,భజన సంకీర్తనలతో మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. అదేవిధంగా అయ్యప్పస్వాములుసైతం ఎంతో భక్తితో భజన గీతాలు పాడుతూ భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. భగవంత్రావు,బి.జె.పి. సీనియర్ సుదర్శన్ ముదిరాజ్,మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాములకు అల్పహారం,భక్తులకు తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కోయల్కార్ బబ్లూ స్వామి ప్రత్యేకంగా గురుస్వామి రాంమోహన్ స్వామిని,భగవంత్రావును,సుదర్శన్ను,భజన గాయకులు ఎస్.నాగేష్,దశరథ్ గురుస్వాములను ఘనంగా సత్కరించారు.

## వివేకానంద హైస్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్కు విద్యార్థుల తల్లిదండ్రులనుంచి విశేష ఆదరణ



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః గుడిమల్కా పూర్ ఉషోదయ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ అయిన వివేకానంద హైస్కూల్లో శనివారం ఉదయం రెండు రోజు ముగింపు సైన్స్ ఏగ్జిబిషన్ కార్యక్రమం పాఠశాల చైర్మన్ కమలేష్ కమలకుమారి ,కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో రోజు సైన్స్ ఏగ్జిబిషన్కు స్థానికంగానున్న న్యూజెన్,న్యూఈడెన్,లెజెండ్ స్కూల్ల యాజమాన్యాలుసైతం వారి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు తరలివచ్చి, సైన్స్ ఏగ్జిబిషన్ను ఎంతో ఆనందోత్సవంతో తిలకించారు. అదేవిధంగా గతంలో వివేకానంద హైస్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులుసైతం ఈ ఏగ్జిబిషన్కువచ్చి,ఎంతో శ్రద్ధతో తిలకించి,విభిన్న రకాల ప్రాజెక్టు మాడల్స్నుచూసి,వారు ఎంతో ఆశ్చర్యపోయి,ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన విద్యార్థులను,టీచర్లను,పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఏగ్జిబిషన్తోపాటు క్రాఫ్ట్ ఏగ్జిబిషన్కుకూడ విద్యార్థుల తల్లిదండ్రులను విశేష స్పందన వచ్చింది. తాము కేవలం చదువుకే పరిమితంకాదుసుమా అన్ని ప్రాజెక్టులను రూపకల్పన చేయడంలో తాము ఏమాత్రం తక్కువ లేమంటూ తమ సత్తాను చాటిచెప్పారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల సైన్స్ ఏగ్జిబిషన్కు విచ్చేసి,తమ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఎంతో శ్రద్ధగా తిలకించి అభినందించినందుకు వారందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఏందులోను తక్కువ లేరని చూపించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సైన్స్ ఏగ్జిబిషన్ను ప్రదర్శించేందుకు ఎంతో కష్టపడిన తమ పాఠశాల టీచర్లకు,విద్యార్థుల తల్లిదండ్రులకు,పాఠశాల ప్రిన్సిపాల్ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు,నేడు దేశ,విదేశాలకువెళ్ళి మంచి ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నందుకు తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. వివేకానందుడి ఆశయాలు,సిద్ధాంతాలు,బోధనలే తమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,ఇటీవల జరిగిన కబడ్డీ పోటీల్లోసైతం తమ ప్రతిభను కనబర్చారని ఆయన గుర్తు చేశారు. **ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రాఫ్ట్ ఏగ్జిబిషన్ ప్రాజెక్టులు** ......జై జవాన్....జై కిసాన్ అంటూ రైతులకు అండగా నిలిచేందుకు పాడిపంటలకు సంబంధించిన ప్రాజెక్టుకూడ అందరిని ఎంతో ఆకట్టుకుంది. చేతితో తయారు చేసిన పూలను ఎంతో ఆద్భుతంగా తీర్చిదిద్దారు. టెర్రకోట కుండలను,పెయింట్చేఇసన ఖర్చిప్లను,బోకేలను తక్కువ ధరకే అమ్మకానికి ఉంచారు. నర్సరీ-ఎల్.కె.జి..-యు.కె.జి. తరగతుల చిన్నారుల ప్రాజెక్టులు ఆమోఘం....అద్భుతంగా నిలిచాయి. ప్రధానంగా ఒక దానిని మించి మరోకటి ఆలంకరించారు. ఈ ఆలంకరణలో తరగతి సిలబస్నికూడ ప్రదర్శించారు.



అలంకరణ వస్తువులను సొంతంగా వారే తయారుచేశారు. సాంఘిక శాస్త్ర విభాగం చాలా అద్భుతంగా ఆలంకరించారు. భారతదేశాన్ని కళ్లకు కట్టినట్లు ఎంతో అందంగా తయారుచేసి,అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. ఇండియన్ ఇనిస్టిట్యూషన్, సచివాలయాన్నికూడ చిన్నారులు ఎంతో దేదీవ్యమానంగా తీర్చిదిద్దారు. తెలుగు,హిందీ,ఇంగ్లీషు విభాగాలుకూడ ఎంతో చక్కగా అమర్చి,అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కమలేష్ కమలకుమారి,కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్రెడ్డి,ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాలు ప్రత్యేకంగా ఉత్తమ ప్రాజెక్టులను ఏంపిక చేసి,పలు ప్రాజెక్టులను తయారుచేసిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంస పత్రాలను,మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమాతోపాటు పాఠశాల టీచర్లు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో శాంటా మారియా విద్యార్థుల ప్రతిభ



హైదరాబాద్, మేజర్ న్యూస్: తరగతి గదికి మించిన ప్రత్యేక అనుభవాలే లక్ష్యంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్‌షిప్ తాలుకా మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఐ ఎస్ పీ, ఎం యూ ఎన్) ఈవెంట్ ఇటీవల నిర్వహించారు. వర్చువల్ గా జరిగిన ఈ మూడు రోజుల ఈవెంట్ లో శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ (హైదరాబాద్) విద్యార్థులు పాల్గొన్నారు. ఎం యూ ఎం అనేది ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లాంటి సమావేశం. ఈ సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు వర్చువల్ గా హాజరయ్యారు.ఈ ఈవెంట్ ఇంటర్నేషనల్ లెర్నింగ్ ఆపర్చునిటీస్ ఫర్ స్టూడెంట్స్ (ఐ ఎల్ వో ఎస్) ప్రోగ్రామ్‌లో భాగం. ఇది 21 దేశాలలోని ఐ ఎస్ పీ విద్యార్థులను కనెక్ట్ చేసే లెర్నింగ్ కార్యక్రమం. ఈ సమావేశంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసే అనేక సమస్యలపై అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ చర్చలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు అసాధారణమైన అభ్యాస అవకాశాన్ని అందించింది. నాయకత్వం, కమ్యూనికేషన్, దౌత్య నైపుణ్యాలు డెవలప్ కు అభ్యాస అవకాశాన్ని అందించింది. వివిధ దేశాలు, సంస్కృతుల నుంచి హాజరైన యువకులు మూడు రోజులపాటు కీలకమైన ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడానికి ఇంటెన్సివ్ మేధోమథనంతో చర్చించారు.ఎం యూ ఎన్.. యూ ఎన్ థీమ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ చుట్టూ రూపొందించబడింది. దీనిని వ్యక్తులు, గ్రహం, శ్రేయస్సు, శాంతిగా వర్గీకరించారు. ఈ సమావేశంలో ఆ అజెండాపైనే చర్చించారు. డిజిటల్ విభజనను తగ్గించడం, మహిళా సాధికారత, డ్రగ్ కార్టెల్ హింసను ఎదుర్కోవడం, ఔషధ కాలుష్యంపై పోరాటం, ఆరోగ్యం, వలసదారుల భద్రత, ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలపై చర్చించారు. హైదరాబాద్‌లోని శాంటా మారియాకు చెందిన 14 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ టీమ్ అద్భుతంగా రాణించింది. ఒక విద్యార్థి బాగా పరిశోధించి పొజిషన్ పేపర్లు సమర్పించారు. హర్షిక యూ ఎన్ సీ టీ ఏ డీ కమిటీకి డయాస్ సభ్యురాలిగా ఎంపిక అయింది. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన పది మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం ఇవ్వబడింది. శాంటా మారియాకు చెందిన మోహినీష్, ధృతి బెస్ట్ డెలిగేట్ అవార్డులు గెలుచుకున్నారు. సుహాస్ మెరిట్ అవార్డును అందుకున్నారు. ఈ సెషన్‌లో ప్లీనరీ స్పీకర్లలో ఒకరిగా కూడా ధృతి ఎంపికైంది. ఈ సందర్భంగా మోహినీష్ మాట్లాడుతూ ఎం యూ ఎన్ నన్ను నిర్భయంగా వ్యక్తీకరించడంలోనూ విభిన్న సంస్కృతులకు చెందిన వ్యక్తులతో సంభాషించడంలోనూ సహాయపడిందని చెప్పారు. మొత్తం కమిటీకి ఉమ్మడి పరిష్కారం కోసం చర్చలు జరపడంలో సహాయం చేసిందన్నారు. ఇది కేవలం వక్తృత్వం కోసం మాత్రమే కాదని, నిర్వహణ నైపుణ్యాలపై కూడా అవగాహన వస్తుందన్నారు. ప్రతినిధుల అందరి నుంచి మరిన్ని అనుభవాలు, మరింత చురుకైన భాగస్వామ్యం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రుచిరా ఘోష్ మాట్లాడుతూ ఐ ఎస్ పీ మోడల్ యునైటెడ్ నేషన్స్ 2023లో మా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ అద్భుత ప్రతిభ కనబరిచిందన్నారు. ప్రపంచ సమస్యలపై లోతైన అవగాహన ప్రదర్శించారన్నారు. మరెన్నో అనుభవాల ద్వారా భవిష్యత్ నాయకుల మధ్య సహకారాన్ని, ప్రపంచ పౌరసత్వాన్ని పెంపొందించడానికి ఎదురు చూస్తున్నామని తెలిపారు.

# అల్టిమా ప్రొటెక్ మీ ఇంటికి




హైదరాబాద్, మేజర్ న్యూస్: తమ అందమైన ఇళ్లను కట్టుకొనే పనిలో భాగంగా, వినియో గదా రులు ఖచ్చితమైన నమ్మకమైన పరిష్కారాన్ని కావాల ను కొంటారు. ప్రముఖ దక్షిణాది నటుడు, హాస్యనటుడు సతీష్ ముత్తుకృష్ణన్‌ను 'చంద్రు'గా చూపించిన ఈ ప్రకటన అల్టిమా ప్రొటెక్‌లోని అనూహ్య లక్షణాలను హాస్యభరితంగా చూపుతోంది. ఈ ప్రకటన అత్యాధునిక లామినేషన్ గార్డ్ టెక్నాలజీని కూడా హైలైట్ చేస్తుంది. అభిమానంతో, ఇరుగుపొరుగు వారందరూ అతన్ని 'సూపర్ చంద్రు' అని పిలుస్తారు.కొత్త అల్టిమా ప్రొటెక్ టివిసి గురించి మాట్లాడుతూ, ఏషియన్ పెయింట్స్ ఎండీ అమిత్ సింగల్ ఈ విషయాలను పంచుకున్నారు, అల్టిమా ప్రొటెక్‌కి సంబంధించిన మా ప్రధాన కాన్సెప్ట్ అనేది ప్రజలు తాము ఇష్టపడే వస్తువులను లామినేట్ చేసుకునే సాధారణ అవగాహన నుండి వచ్చింది. వారు దాని మన్నికను కాపాడుకొనేందుకు ఇంకా పొడిగించుకోవడానికి అలా చేస్తారు. ఇళ్లు మనకు అత్యంత ఇష్టమైన ఆస్తులలో ఒకటి. అల్టిమా ప్రొటెక్ మీ గోడలకు ఉత్తమమైన 'లామినేషన్ ప్రొటెక్షన్'గా ఉంటుంది, ఇది సంవత్సరాలుగా మా స్థిరమైన గుర్తింపుగా ఉంది. దీని ఫలితంగా వినియోగదారులు ప్రత్యేకంగా 'లామినేషన్ పెయింట్' కోసం అడుగుతున్నారు, దీనినే అల్టిమా ప్రొటెక్ అందిస్తోంది. ఈ సందేశానికి అనుగుణంగా, మా కొత్త టివిసి 'సూపర్ చంద్రు' అనే సంబంధిత కథనం ద్వారా లామినేషన్ రక్షణ సారాంశాన్ని నొక్కి చెబుతుంది.

## ప్లస్‌ప్లస్ లైఫ్‌సైన్సెస్ 'మల్టీ మైక్రోన్యూట్రియెంట్' సప్లిమెంట్ కు పేటెంట్

హైదరాబాద్, మేజర్ న్యూస్: గర్భిణులు, గర్భస్థ శిశువు ఆరోగ్యానికి ఉద్దేశించిన ట్రైమాకేర్ అనే మూడు దశల మల్టీ-మైక్రోన్యూట్రియెంట్ (ఎంఎంఎన్) ప్రెగ్నెన్సీ సప్లిమెంట్కు భారత ప్రభుత్వం నుంచి పేటెంట్ మంజూరు చేయబడింది. దీంతో ఉత్పత్తి, లాంచ్, పంపిణీకి అనుమతి లభించింది. ఈ సందర్భంగా ప్లస్‌ప్లస్ లైఫ్‌సైన్సెస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజ్ కమల్ అగర్వాల్ మాట్లాడుతూ ట్రైమాకేర్ అనేది ఎంఎంఎన్ మోడల్ ఔషధం అన్నారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం తదితర సంప్రదాయ పోషకాలు, విటమిన్లు, అయోడిన్, జింక్, ఒమేగా-3, కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు ఏ, బీ, డీ, ఇతర ఖనిజాలతో కలిపి ఉంటుందన్నారు. ఇది తల్లి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, జనన బరువును మెరుగుపరచడానికి, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడానికి ఉద్దేశించిందన్నారు. ముందస్తు జనన ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ సప్లిమెంట్ పెరుగుదల, శరీర కూర్పు, రక్తపోటు, శ్వాసకోశను మెరుగుపరచడంలో ప్రభావవంతంగా పని చేస్తుందన్నారు. మల్టీ-మైక్రోన్యూట్రియెంట్లు గర్భిణులకు ఎంతో అవసరమన్నారు. భారతదేశంలో ప్రతి ఇద్దరు గర్భిణీలలో ఒకరికి సూక్ష్మ పోషకాల లోపం ఉందన్నారు. ఆహారంలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నప్పటికీ, తల్లీ, బిడ్డ ఆరోగ్యానికి అవసరమైన మూలకాలు ఇందులో లేవని తెలిపారు.

## ఎన్వైఇ 2024 వుడ్స్ శంషాబాద్‌లో ఇప్పటి వరకు అతిపెద్ద ఫారెస్ట్ క్యాంపింగ్ అనుభవం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈ సంవత్సరానికి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి చాలా ఉంది. 2023 ముగింపు దశకు వస్తున్నందున, ప్రకృతి వైపు మొగ్గు చూపడం, బాగా గడిపిన సంవత్సరాన్ని ప్రతిబింబించడం మంచి పద్ధతి. స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ నూతన సంవత్సర పండుగ సందర్భంగా ఇప్పటి వరకు తన అతిపెద్ద అటవీ క్యాంపింగ్ అనుభవాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద మియావాకీ అడవిలో మరెవ్వరికీ లేని విధంగా సాయంత్రం ఒక పండుగ అనుభవం. అరికో కేఫ్‌లోని చెఫ్‌ల సృజనాత్మక బృందం ఒక రుచికరమైన విందును ఏర్పాటు చేయడానికి అడవితో భాగస్వామ్యం కలిగి ఉంది. పార్టీ డిసెంబర్ 31 సాయంత్రం ప్రారంభమవుతుంది. రాత్రి పడుతుండగా, చలికాలంలో బహిరంగ చలనచిత్ర ప్రదర్శన ఉంటుంది మరియు అతిథులు దుప్పట్లు మరియు వాలుతో కూడిన స్క్రీన్‌పై లాంజ్ చేయమని ప్రోత్సహిస్తారు. వుడ్స్‌లో క్రిస్మస్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అరికో కేఫ్ ద్వారా అపరిమిత ఆర్టిసానల్ కాఫీలు మరియు జిలాటోస్‌తో ఈ అనుభవం మధురమైనది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్వాన్ మజ్లీస్ పార్టీకి చెందిన కార్యకర్తలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ రింగ్‌రోడ్డులోని మొఘల్‌నగర్ ప్రాంతానికి చెందిన పలువురు మజ్లీస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్,కన్‌టెస్టడ్ క్యాండిడేట్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజ్రీ సమక్షంలో కార్వాన్ "ఏ" బ్లాకు అధ్యక్షులు వేణుగౌడ్,కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్ గౌడ్‌ల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌ఛార్జ్ ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజ్రీ ప్రత్యేకంగా మజ్లీస్ పార్టీ కార్యకర్తలు అయిన మహ్మద్ కలీమ్,గౌస్ పాష,సయ్యద్ కలీమ్,మహ్మద్ ఉజేర్,మహ్మద్ మోయిజ్,మహ్మద్ షోయబ్‌ల మెడలో కాంగ్రెస్‌పార్టీ కండువావేసి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హాజ్రీ మాట్లాడుతూ సి.ఎం. రేవంత్‌రెడ్డి పాలనపట్ల ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛంధంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉందని, అందుకే ఈసారి జరిగిన ఎన్నికల్లో తనకు స్థానిక ప్రజలు బాగానే ఓట్లు వేశారని,వారందరికి తాను ఎంతో రుణపడి ఉన్నానని ఆయన చెప్పారు.

## 6 గ్యారంటీలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కొలన్ శ్రీనివాస్ రెడ్డి**





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన 6 గ్యారంటీలు ప్రజలు సద్వినిగం చేసుకోవాలని, ఈ గ్యారెంటీ పథకాలను ప్రజలకు చేరువయ్యేలాగా పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రగతి నగర్ లోని 2 వ వార్డు, 23 వ వార్డు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు విజ్ఞప్తి మేరకు అక్కడ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.

# అభివృద్ధికి ఎల్లవేలలా కృషి

**శంభీపూర్ క్రిష్ణ**



దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులోని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# సుమారు రూ.26లక్షల నకిలీ డ్రగ్స్ మందుల స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉత్తర్‌ఖండ్ రాష్ట్రంనుంచి కొరియర్ ద్వారా రహస్యంగా సరఫరా చేస్తున్న డ్రగ్స్ రాకెట్‌ను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర అధికార బృందం శుక్రవారం డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న కొరియర్‌మీద దాడులు నిర్వహించి,ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 26లక్షల విలువైన డ్రగ్స్ మందులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... యాంటీ బౌటిక్, హైపర్‌టెన్షన్,కొలెస్ట్రాల్‌మెడిసిన్స్, ఆనాల్‌జెసిక్స్‌లను, నిందితుడు పువ్వాడ లక్ష్మణ్ ఉత్తర్‌ఖండ్ రాష్ట్రంలోని కాశీపూర్‌నుంచి దిగుమతి చేసుకుని,నగరంలో పలు ప్రాంతాల్లో వీటిని రహస్యంగా అమ్మకాలు చేపట్టే వారు. ఈ వ్యాపారం నిర్వహించేందుకుగాను పువ్వాడ లక్ష్మణ్ ప్రత్యేకంగా పోకల రమేష్,గారపల్లి పూర ణచందర్‌లను నియమించుకుని,నకిలీ డ్రగ్స్‌ను అమ్ముతున్నట్లు డి.జి. కమలాసన్‌రెడ్డి తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు శుక్రవారం సన్ ఫార్మా,గ్లేన్ మార్క్ ఫార్మా,అరిస్టో ఫార్మాసిటీకల్స్,టోరెంట్ ఫార్మా పేరుగాంచిన కంపెనీల పేర్ల నకిలీ లేబుళ్ళల్లో నకిలీ మందులను వేసి రహస్యంగా అమ్మకాలు కొనసాగిస్తుండడంతో,విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితులు పువ్వాడ లక్ష్మణ్,పోకల రమేష్,గారపల్లి పూర్ణచందర్‌ల నివాసాలపై దాడులు నిర్వహించిన ముగ్గురు నిందితలను అరెస్టుచేసి, వారివద్దనుంచి 26లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డైరెక్టర్ జనరల్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ దాడి కేసు అసిస్టెంట్ డైరెక్టర్ అంజుమ్ అబిదా,డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు బి.లక్ష్మ నారాయణ,వి. రవికుమార్,జి.అనిల్, ఏ.ఎన్ .క్రాంతికుమార్,ఎల్.రాజు,జె. నాగరాజులతోపాటు సౌత్–వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

# కాలేజి, ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో తాము ప్రారంభించిన ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజి భవనాలతో పాటు కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పనుల్లో నాణ్యతను పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడరాదని ఆయన ఆదేశించారు. శనివారం సీతాఫలమండి ప్రభుత్వ కాలేజి భవనాల నిర్మాణం పనులను, కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను పద్మారావు గౌడ్ తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ హయాంలోనే ప్రభుత్వ స్కూల్‌లో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశామని తెలిపారు. కొత్త భవనాల నిర్మాణానికి రూ.30 కోట్ల మేరకు నిధులను మంజూరు చేయించామని, పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు. నిర్ధారిత వ్యవధిలో పనులు పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటైన హంగులతో కొత్త స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాలను తీర్చి దిద్దాలని సూచించారు. అదే విధంగా రూ.11.30 కోట్ల ఖర్చుతో చేపడుతున్న కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణాన్ని వేగంగా చేపట్టాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఈ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.

# బిసి కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలి

- రిజర్వేషన్లు 42% పెంచిన, కుల గణనను చేపట్టకుంటే న్యాయం జరగదు
- రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన చేపట్టాలి
- కెసిఆర్ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గించి అన్యాయం చేశాడు
- కుల గణనను చేపడతామన్న రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్నాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర జనాభాలో బీసీలు 60 శాతం ఉన్నా ,రిజర్వేషన్లు మాత్రం18 శాతంనకు మించి లేవని, బీసీ కులగణన చేసిన తరువాతనే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘం నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పొందు పర్చిన విధంగా 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నిలబెట్టుకొవాలన్నారు. బీసీ కులగణన చేపట్టాలని కోరుతూ జనవరి 5 నుండి 136 బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినున్నట్లు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించిందని, కేసీఆర్ ప్రభ్వుతం బీసీలను మోసం చేసిందనీ గుర్తు చేశారు. కులగణన చేపట్టకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రయోజనం ఉండదని, బీసీలు నష్టపోతారని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కులగణన ప్రక్రియను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే 5 లక్షల మంది బీసీలతో మహాసభ నిర్వహి స్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కుల గణనను నిర్వహిస్తామన్న రాహుల్ గాంధీ హామీపై యావత్ బీసీ సమాజం తరఫున జాజుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం చారి, కో చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, అధ్యక్షులు బైరి కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు గణేష్ చారి, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాడి కొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యాం, బీసీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మనీ మంజరి, కార్యనిర్వా హక కార్యదర్శి సమతా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు అనూహ్య స్పందన

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డైరెక్టర్ దాసరి హరిచందన ఐఏఎస్, అడిషనల్ డైరెక్టర్ జాన్ శాంసన్, కమిషనర్ రామకృష్ణారావులతో కలిసి బాచుపల్లి 15,17, 19వ డివిజన్ల పరిధిలో ప్రజా పాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పరిశీలించి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను సందర్శించి, దరఖాస్తు దారులతో ముచ్చటించి, అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు లబ్ది చేకూరేలా కృషి చేయాలని, ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు గాజుల సుజాత, ఆగం రాజు ముదిరాజ్, ఎన్ఎంసి అధికారులు మేనేజర్ చంద్ర ప్రకాష్, సుకృత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీఆర్‌హిల్స్ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించండి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో నివాసం ఉంటున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి వినతి ప్రతం సమర్పించారు. ఈ మేరకు సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో శనివారం పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సీఎన్.రెడ్డి బస్సు సౌకర్యం లేక పనిపై బయటికి వెల్తున్న యువకులు, మహిళలు ఆటోలను ఆశ్రహించాల్సిన పరిస్థితి నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎస్పీఆర్‌హిల్స్ వరకు మినీ ఆర్టీసి బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్, మన్సూర్, శ్రీనివాస్, లింగమూర్తి ,ఆర్‌కే తదితరులు పాల్గొన్నారు

# సిటీ స్కూల్ టెడ్ లైక్ పవర్ టాక్స్‌ని నిర్వహించింది




టి. ఆల్ఫోన్స్ రెడ్డి, శ్రీమతి సరోజటి అరుణ రెడ్డి, డాక్టర్ కె సువర్ణ దీపం వెలిగిస్తున్న దృశ్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇది స్టాండ్-అప్, స్పీక్-అప్, ఫైర్-అప్ మరియు షట్-అప్(నిలబడండి, ప్రసంగించండి, స్ఫూర్తిని నిప్పండి, శ్రోతలు వినడం ముగించకముందే మీ ప్రసంగాన్ని ముగించండి) యొక్క అత్యుత్తమ ఉదాహరణలుగా చెప్పుకోవచ్చును ఇది ఆలోచనల కర్మాగారం, రోబో పెట్, ఫైర్ మరియు గ్యాస్ లీకేజ్ ఫిచ్టర్ రోబోట్ వంటి అనేక కొత్త ఆలోచనలు అవ్విష్కరించబడ్డాయిఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి పెంపుడు జంతువులను దత్తత తీసుకొనే, లేదా నిర్వహించే ఆర్ధిక స్థోమత లేకపోతే మీరు రోబో పెట్ (రోబో(మరమనిషి) పెంపుడు జంతువును ఉపయోగించుకోవచ్చునని, దానిని ఆవిస్కరించిన విద్యార్థిని సంక్షిప్త సందేశాలు, వేగవంతమైన వార్తలు, రీల్స్ మరియు షార్ట యుగంలో, లిఫ్ట్ లో ప్రయాణించే సమయంలోనే విద్యార్థులు వ్యక్తీకరించడానికి మరియు ప్రభావాన్ని చూపడానికి, విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఒక చిన్న ప్రసంగం ఒక సమాధానంశ్రద్ధ తో వినే సమయం సన్నగిల్లుతున్న మరియు మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులు వారి ఆలోచనలను కేవలం 2 నిమిషాల్లో పంచుకోగల్గాలి మరియు ఇతరులను ప్రభావితం చేయగలగాలి : డాక్టర్ కె. సువర్ణ, ప్రిన్సిపాల్ పెంపుడు జంతువులను దత్తత తీసుకోవడం మరియు నిర్వహణ ఖర్చుతో కూడుకున్నట్లయితే, రోబోటిక్ పెంపుడు జంతువు తో ఒంటరితనాన్ని అధిగమించండి అని తన ఆలోచనను పంచుకుని పెంపుడు రోబో జంతువు మోడల్ ను ఆవిష్కరించిన : నేత్రా సింగ్, స్పీకర్లలో ఒకరుహైదరాబాద్, డిసెంబర్ 30, 2023.. హైదరాబాద్కు చెందిన సెయింట్ పీటర్స్ స్కూల్ శుక్రవారం రాత్ర బోవెన్పల్లిలోని తన ప్రాంగణంలో మూడు గంటల పాటు 'స్టార్స్ ఆఫ్ ఇన్స్పిరేషన్--ఎన్ ఈవినింగ్ అండర్ ది ఓపెన్ స్కై' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది రాత్రి 9 గంటల వరకు కొనసాగింది.పాఠశాల స్థాయి చర్చలకు వేదిక, కొత్త ఆలోచనలు, మరియు దృా ఎక్కోణాలు సృాఎష్టించబడ్డాయి అని సెయింట్ పీటర్స్ హైస్కూల్లోని టి. ఆల్ఫోన్స్ రెడ్డి, కరస్పాండెంట్ తెలిపారు. ఇది ఇకనుంచి ఏటా నిర్వహించబడుతుంది . మూడు గంటల పాటు సాగిన మారథాన్ చర్చల ముగింపులో సారాంశం పై ప్రసంగిస్తూ . 2024లో సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా పాఠశాల మాజీ ప్రిన్సిపల్ శ్రీమతి సరోజ, డైరెక్టర్ శ్రీమతి టి.అరుణారెడ్డి ఇతర సహోద్యోగులతో కలిసి నూతన లోగోను ఆవిష్కరించారుసంక్షిప్త సందేశాలు, రీల్స్, షార్ట్ వీడియోలు మరియు వాట్సాప్ స్టేటస్ వీడియోల వంటి సంక్షిప్త వీడియోల యుగంలో, మేమ్మ్యా-లాంటి షార్ట్ టాక్లతో కేవలం రెండు నిమిషాల్లో తెప్పలనుకున్నది సూటిగా చెప్పి తమ ఆలోచలనాలు పంచుకోవడానికి ఒక వేదికను ఏర్పాటుచేస్తున్నాము. ఇది పాఠశాల స్థాయి చర్చలకు వేదిక, కొత్త ఆలోచనలు, మరియు సృాష్టించిన దృాక్కోణాలను వ్యక్తపరుస్తుంది. ఇది వార్షిక ఫీచర్గా ఉంటుందని తెలిపారు. దీనికి విపరీతమైన స్పందన వచ్చింది. 6 నుంచి 12వ తరగతి వరకు 400 ఎంట్రీలు వచ్చాయి. మేము షార్ట్లిస్ట్ చేసి 50కి తగ్గించాము, అన్నారాయన.మేము వారి ఆలోచనలను ఫిల్టర్ చేయలేదు లేదా మెరుగుపర్చలేదు. 50 మంది స్పీకర్లలో డెబ్బై శాతం మంది మొదటిసారి వేదికపైనుండి ప్రసంగించారు . 1000 మందికి పైగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, అతిథులు మరియు సహచరుల సమక్షంలో ఇది వారి తొలి ప్రసంగం. ఇది వారి భావాలు, అనుభవాలు, పరిశీలనలు, యాదృాఎచ్ఛిక ఆలోచనలు, వ్యక్తిగత ప్రయాణం మరియు జీవిత పాఠాలు నేరుగా వారి హృాఎదయం నుండి వెలిబుచ్చడం జరిగింది. కొందరు ఆత్మవిశ్వాసంతో మాటాడితే , మరికొందరు మాట్లాడటానికి కష్టపడ్డారు. వారు తమ భాష, పదాలు, పదజాలం మరియు ఆలోచనా విధానంలో తమ మనస్సును బహిర్గతం చేశారు ఆయన పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సువర్ణ తన ప్రారంభ వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల దృష్టి సమయం అంతకంతకూ తగ్గిపోతున్న కాలంలో యుక్తవయస్కులు అనేక స్క్రీన్ల మధ్య (మొబైల్, టీవీ మరియు టాబ్లెట్ చదవండి) ల్యాప్టాప్, డెస్క్టాప్, ) గడుపుతున్న సమయం లో , ప్రజలు నిత్యం పరధ్యానంతో నిండిన గదిలో నివసిస్తున్న సందర్భం లో , పాఠశాల భిన్నంగా ఏదైనా చేయాల్సి వచ్చింది. విద్యార్థులను ఒక విధానంతో సన్నద్ధం చేయాలి.వారు ప్రపంచం దృాఎష్టిని తమవైపు అత్యల్ప సమయం లో ఆకర్షించ గలగాలి . ఎలివేటర్(లిఫ్ట్) ప్రయాణం వ్యవధిలో వారు చెప్పాలనుకున్నది చెప్పగలగాలి, అందుకు వారికి సరైన తర్ఫీదు అవసరం అని ఆమె తెలిపారు చర్చలు స్టాండ్-అప్, స్పీక్-అప్, ఫైర్-అప్ మరియు షట్-అప్ (నిలబడండి, ప్రసంగించండి, స్ఫూర్తిని నిప్పండి, శ్రోతలు వినడం ముగించకముందే మీ ప్రసంగాన్ని ముగించండి) యొక్క అత్యుత్తమ ఉదాహరణలు. ఆరవ తరగతికి చెందిన నేత్రా సింగ్ రోబోటిక్ పెంపుడు జంతువుల గురించి మాట్లాడింది, ఇది ఒంటరితనాన్ని నయం చేయడంలో మరియు మానసిక మద్దతునిస్తుంది. ముఖ్యంగా కోవిడ్ అనంతర పెంపుడు జంతువుల దత్తత పెరిగింది మరియు పెంపుడు జంతువుల నిర్వహణ ఖర్చు కూడా పెరిగింది, డెలివరీ బాయ్లను భయపెట్టే పెంపుడు జంతువులు (కొన్ని ఫుడ్ డెలివరీ బాయ్ల మరణానికి కారణమవుతున్నాయి) మరియు వీధి కుక్కల బెడద (దీని గురించి నగరంలో ప్రతిరోజూ మనం వార్తలు చదువుతున్నాము). ఈ పరిస్థితుల నేపథ్యంలో, ఆమె రోబోటిక్ పెట్ గురించి ఒక ఆలోచనను ప్రేరేపించింది మరియు ఆమె తన రోబోటిక్ పెట్ వెర్షన్ను చూపించింది. ఒంటరితనాన్ని పోగొట్టుకోవడానికి పెంపుడు జంతువులను దత్తత తీసుకొనే, లేదా నిర్వహించే ఆర్ధిక స్థోమత లేకపోతే మీరు రోబో పెట్ (రోబో(మరమనిషి) పెంపుడు జంతువును ఉపయోగించుకోవచ్చునని, దానిని ఆవిస్కరించింది ఆ విద్యార్థిని పెంపుడు జంతువులను దత్తత తీసుకోవడం మరియు నిర్వహణ ఖర్చుతో కూడుకున్నట్లయితే, రోబోటిక్ పెంపుడు జంతువు తో ఒంటరితనాన్ని అధిగమించండి అని తన ఆలోచనను పంచుకుని పెంపుడు రోబో జంతువు మోడల్ ను ఆవిష్కరించింది నేత్రా సింగ్, స్పీకర్లలో ఒకరు చర్మం రంగు ఆధారిత వివక్ష గురించి మాట్లాడుతూ, పదో తరగతి చదువుతున్న టి.శ్రీహర్షిత తన చర్మం రంగు ఆధారంగా ఎప్పుడూ వివక్షకు గురవుతునాని తెలిపింది . మీ చర్మం రంగు మీకు బహుమతి. నెల్సన్ మండేలా, సెరెనా విలియమ్స్ మరియు ద్రౌపది ముర్ము అందరూ నలువు రంగులో ఉన్నారు, అయినప్పటికీ ప్రజలు వారిని ప్రేమిస్తారు మరియు ఆరాధిస్తారు. వారు ఎంతో మందికి స్ఫూర్తి. రంగు మీ భవిష్యత్తును నిర్ణయించుకోవద్దు అని ఆమె అన్నారు గ్రీవన్ యుద్ధాల గురించి మాట్లాడాడు మరియు యుద్ధం ప్రారంభించిన వారు చంపబడరని అన్నారు. సైనికుడి ప్రాణం ప్రమాదంలో పడింది. యుద్ధానికి వెళ్లే సైనికులు ఇంటికి తిరిగి రాకపోవచ్చు. వారు తిరిగి వచ్చినా, అతని కుటుంబం అక్కడ ఉండకపోవచ్చు. అతని కుటుంబం దొరికినప్పటికీ, అతను అదే శారీరక స్థితిలో లేకపోవచ్చు. అతను తిరిగి వచ్చినప్పుడు, అతను చేతులు లేదా కాళ్ళు లేకుండా తిరిగి రావచ్చు అని అన్నాడు పాఠశాల యొక్క ఫైర్ అండ్ గ్యాస్ లీకేజ్ ఫిచ్టర్ రోబోట్ CBSE రీజినల్ సైన్స్ ఎగ్జిబిషన్లో ఎంపికైంది మరియు జనవరి 2024లో న్యూఢిల్లీలో జరిగే నేషనల్ ఎగ్జిబిషన్లో పాల్గొంటుంది. గెలుపొందిన జట్లు NCERT నిర్వహించనున్న రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనిలో ప్రదర్శించడానికి ప్రవేశం పొందుతాయి. నమోదు చేసుకున్న 3169 విద్యార్థి జట్లలో ఎంపిక చేసిన 30 ప్రదర్శనలలో సెయింట్ పీటర్స్ జట్టు ఒకటి. వరేణ్య, ప్రీతమ్ మరియు శామ్యూల్ ఈ ప్రయాణపు విజయాన్ని పంచుకున్నారు. ఈ ప్రసంగాలు వారి ఆసక్తులు మరియు అభిరుచుల లోతును ప్రదర్శించే విస్తారమైన అంశాలని కవర్ చేశాయి. కెరీర్ ఎలా ఉంచుకోవాలి నుండి కమ్యూనిటీ సర్వీస్(ప్రజా సేవ) , తనలో కళను ఆవిష్కరించుకోవడం నుండి భయ నేర్చుకునే ప్రయాణం గురించి , స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నుండి క్రియేటివ్ రైటింగ్(సృాఎజనాత్మక రాతలు) , రీడింగ్, బుక్ రివ్యూ, పర్సనల్ జర్నీ, రీసెర్చ్ షోకేస్, టిఇడి స్టైల్ టాక్స్, .' St.Peter's High Schoolలో స్టూడెంట్ లైఫ్ మొదలైనవి.



టి.ఆల్ఫోన్స్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్

# స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శనివారం కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు మర్యాదపూ ర్వకంగా కలిశారు. శనివారం కార్యకర్తలతో కలిసి స్పీకర్ ను శాలువతో సత్కరించి ,పూల బొకేలు అందజేశారు. అనంతరం హిమా యత్ నగర్ డివిజన్ అభివృాఎద్ధికి సహకారం అందజేయాలనీ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ తో కలిసి విజ్ఞప్తి చేశారు. శాసనసభ స్పీకర్ గా తమరి రాజకీయ జీవితం తమకు ఆదర్శప్రాయమని అన్నారు. స్వయంకృాఎషితో రాజకీయాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన తమరు, ప్రస్తుత రాజకీయ నాయకులకు దిక్సూచి వంటి వారిని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,అభిమా నులు ,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బచ్‌పన్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

## విద్యార్థుల ప్రతిభా పాఠవాలను ప్రశంసించిన బచ్‌పన్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విజ్ఞాన ప్రదర్శన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. విద్యార్థులు వివిధ అంశాలకు సంబందించిన నమూనాలను ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను, విషయ పరిజ్ఞానాన్ని, మేధా సంపత్తిని ఇనుమడింప చేస్తాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించే విధంగా విద్యా బోధన సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తమ ప్రతిభా పాఠవాలను చూపించిన విద్యార్థులను విద్యా సంస్థల డైరెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను, అడ్మిన్ బృందాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# ఘనంగా భాష్యం లిటిల్ ఛామ్స్ వార్షికోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని భాష్యం లిటిల్ చామ్స్ 13వ వార్సికోత్సవ వేడుకలు ప్రలవి గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపార్ట్‌మెంట్ ఆఫ ఆస్ట్రానమి ప్రొఫెసర్ శ్రీ రామ్, గౌరవ అతిథిగా వరల్డ్ ఫేమస్ మెజీషియన్ శ్రీరామ్ అఖిల్ హాజరై జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించార. ఈ సందర్భంగా సంప్రదాయ వస్త్రాలతో భరత నాట్యం, రామాయణం, శ్రీ కృష్ణలీలలు, తెలంగాణ జానపద నృత్యాలు, వెస్ట్రన్ డ్యాన్సులు, కరాటే విన్యాసాలతో చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన భాష్యం విద్యా సంస్థల జోనల్ ఇన్‌చార్జ్ అంకమరావు చదువుతో పాటు ఆట పాటలు, పోటీ పరీక్షలలో ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్దులకు, హాజరు శాతంలో ప్రథమ విజేతలుగా నిలిచిన విద్యార్దినీ, విద్యార్దులను అభినందించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను వినియోగించడం మూలంగా విద్యార్దులలో చురుకుదనం తగ్గి చదువులపై తగిన ఆసక్తిని కనవబరచ లేక పోతున్నారన్నారు. వాటి వినియోగం తగ్గించడం వలన విద్యార్దులలో సృజనాత్మకత పెరిగి వారు ఉన్నతంగా ఎదుగుతారని, పోటీ తత్వంతో ఎంతటి కార్యమైనా అలవోకగా సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భాష్యం విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు శ్రీ మతి సుజాత, శ్రీ మతి హేమంతలక్ష్మి పాల్గొని విద్యార్దులను అభినందించారు.



# ఆటో ఫైనాన్షియర్ల ఆగడాలను అరికట్టాలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అఖిల భారత అసంఘటిత కార్మికులు అండ్ ఉద్యోగుల కాంగ్రెస్(కెకెసి) రాష్ట్ర చైర్మన్ కౌశిల్ సమీర్ సూచనల మేరకు క్యాబ్ అండ్ ఆటో డ్రైవర్ల సమస్యలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సంపత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఆటో విభాగం రుద్రక్ష మల్లేష్, భవన నిర్మాణ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రవల్లి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి పథకం ఉచిత బస్ ప్రయాణాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ పథకం ఆడపడుచులకు

- ఆటో ఫైనాన్షియర్ల ఆగడాలను అరికట్టాలని మంత్రికి విజ్ఞప్తి
- అఖిల భారత అసంఘటిత కార్మికులు అండ్ ఉద్యోగుల కాంగ్రెస్

ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాని ఉచిత ప్రయాణం వల్ల ఆటోవాలాలపై అధిక భారం పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఇదే అదునుగా ఆటో ఫైనాన్స్ వ్యాపారులు అడ్డగోలుగా ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు ఒక కిస్తీ కట్టకపోతే ఆటోలను సీజ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యల వాహనాలు రావడంతో వాటిపైన నియంత్రణ లేక పాన్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ పేరుతో వెండర్స్ విచ్చల విడిగా క్యాబ్ డ్రైవర్లను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మంత్రి జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అందరికి న్యాయం జరుగుతుందని, ఎవరు అధైర్య పడరాదన్నారు. 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేసి అసంఘటిత కార్మికులకు న్యాయం చేస్తుందన్నారు.

# బాలవీరుల త్యాగాలకు గుర్తుగా
# వీర్ బాల్ దివస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ధర్మాన్ని వీడాలంటూ తొమ్మిదేళ్ల జోరవర్ సింగ్, ఏడేండ్ల ఫతేసింగ్లను మొఘల్ నవాబ్ వజీర్ ఖాన్ పెట్టిన చిత్రహింసలకు 1704 డిసెంబర్ 26న వీర మరణం పొందారని గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ పేర్కొన్నారు .ఈ మేరకు డిసెంబర్ 26 వీర్ బాల్ దివస్ ను పురస్కరించుకొని సుల్తాన్ బజార్ లోని ,ఆర్య కన్య ఉన్నత విద్యాలయంలో నిర్వహించిన వ్యాసరచన , డిబేట్ కాంపిటీషన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్, గోల్కొండ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిత్యాపారిక్, ప్రిన్సిపాల్ ఉమలతో కలిసి కార్పొరేటర్ మాట్లాడారు... ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివస్ ను అన్ని పాఠశాలలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ బాల వీరులు ధర్మం కోసం దేశం ఔన్నత్యం కోసం పసి ప్రాయంలోనే ప్రాణాలు విడిచిన చరిత్ర నేటి తరం విద్యార్థులకు తెలియాలని చెప్పారు. ప్రతిఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ ను పాఠశాలల్లో గొప్పగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు .దేశం పట్ల భక్తి ,ధర్మరక్షణ కోసం పోరాటం చేసేందుకు విద్యార్థులు యువకులు, నిత్యం సిద్దంగా ఉండాలని వెల్లడించారు అనంతరం పోటీల్లో విజేతులగా నిలిచిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు.

# జియాగూడలోని బల్దియా గ్రౌండ్‌లో అభయ హస్తం పథకం
# దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించిన కార్వాన్ కాంగ్రెస్ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జియాగూడ బల్దియా కాలనీలోని మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అభయ హస్తం పథకం దరఖాస్తుల పంపిణీ కార్యక్రమంలో కార్వాన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కురకల కృష్ణ,ఆకుల చంద్రశేఖర్, వినోద్ సింగ్, రాంకుమార్,గజ్రే కిషన్,గోవర్ధన్‌రెడ్డి,హబీబ్,ప్రేమ్‌కిశోర్,నరహరి,గోపాల్‌లు ప్రత్యేకంగా ప్రజలకు అభయ హస్తంకు సంబంధించిన పథకం గురించి అవగాహన కల్పించి,వారికి దరఖాస్తు ఫారాలను అందజేశారు.



## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి గా నియమితులైన బుర్ర వెంకటేశం గౌడ్ ను సెక్రటేరియట్ లో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ,పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... బలహీన వర్గాలకు చెందిన బిడ్డ ,కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించడం తమలాంటి వారికి ఆదర్శప్రాయం అన్నారు. గతంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసి, శాఖలో తనదైన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. తన ఆధ్వర్యంలో రాష్ట్రంలోనీ విద్యాలయాల్లో విద్య వికసించాలని కోరారు.ఎంతోమంది బడుగు బలహీన వర్గాల యువకులు విద్యా జ్యోతులుగా వెలుగొంది ,రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని అంబాల నారాయణ గౌడ్ ఆకాంక్షించారు.

## 30వ డివిజన్లోని ప్రజాపాలన సభలో పాల్గొన్న మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 30); బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 30వ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో నిర్వహించిన వార్డు సభలో బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. అక్కడ దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం అడిగి తెలుసుకున్నారు.

# ప్రజల అభివృద్ధి కోసమే ప్రజా పాలన



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్30):ప్రజల అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలనీ, అందులో భాగంగానే ప్రజా పాలన పథకం అని అన్నారు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి. జల్ పల్లి మున్సిపాలిటీ లోని ప్రభుత్వ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని శనివారం కేఎల్ఆర్ సందర్శించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలోనీ ప్రజలు ప్రతి ఒక్కరు ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందుతాయని, ప్రతి వార్డులో ఏర్పాటుచేసిన సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయడమే ప్రజాపాలన ఉద్దేశమన్నారు.మీ కుటుంబంలో వ్యక్తిగా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉంటూ మీ కష్టాలని పంచుకుంటామన్నారు. ప్రజా పాలన దరఖాస్తులో ఉన్న మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలలో తమకు వర్తించే పథకాలను గుర్తించి, అందులో వాటికి సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించాలని అన్నారు.తెల్ల రేషన్ కార్డు,ఆధార్ నెంబర్, గ్యాస్ నెంబర్, కరెంటు బిల్లు జత చేయాలన్నారు.తెల్ల రేషన్ కార్డు లేనియెడల ఆధార్ కార్డు జత చేయాలన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజల అభివృద్ధిలో ఏలాంటి రాజకీయ పంథాలు అవసరం లేదన్నారు. అందరూ కలిసికట్టుగా అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలు జనవరి 6 వరకు అధికారులకు అందజేయాలన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. పథకాలపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదనీ, అపోహలు పెట్టుకోవద్దని ప్రజలకు కేఎల్ఆర్ సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. మిగిలిన పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తుందని తెలిపారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిష్కరించాలని కె ఎల్ ఆర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ ఉపసర్పంచ్ షేక్ బాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి లేని, మాటలు రాని పిల్లలకు ఉచిత సర్జరీలు

### డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వినికిడి లేని, మాటలు రాని పిల్లలకు ఉచిత సర్జరీలు నిర్వహిస్తామని డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు పేర్కొన్నారు. శనివారం ఓ సమావేశంలో డాక్టర్ శ్రీ రావు మాట్లాడుతూ ప్రతి తల్లి తన పిల్లలు అమ్మ అని పిలిచే మొదటి మాట కోసం ఎదురు చూస్తుంది, ప్రతి తండ్రి తాను చెప్పే మాటలు పిల్లలు వినాలని కోరుకుంటాడు, కానీ దురదృష్టవశాత్తు, కొంతమంది చిన్నారులు పుట్టుకతో వినలేరు, మాట్లాడలేరు, అటువంటి పిల్లలు కలిగిన తల్లిదండుల ఆవేదనను చూసి, మనసు చలించి నా వంతు కృషిగా, అటువంటి వారికీ ఇకపై డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ లో కొన్ని ప్రతేకమైన పథకాల ద్వారా ఉచిత కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీస్ ని చేయనున్నట్లు తెలిపారు.

## ప్రజలు ప్రజా పాలనను వినియోగించుకోవాలి

### మాజీ శాసనసభ్యులు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 30); తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాలు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని మాజీ శాసనసభ్యులు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపాలిటీ 17వ డివిజన్ కార్పొరేటర్ పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 17వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తోపాటు బిఎంసి మేయర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని, అదే విధంగా ఆరు గ్యారెంటీ లను కూడా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, గజ్జల రామచందర్, వేముల నరసింహ, ఎడ్ల మల్లేష్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.